21, 22 తేదీల్లో విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు

ప్రజాశక్తి- తిరుమల : శ్రీవారి ఆలయంలో మార్చి 22వ తేదీన శ్రీ శోభకత్ నామ సంవత్సర ఉగాది ఆస్థానం శాస్త్రోక్తంగా జరగనుంది. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని 21, 22 తేదీల్లో శ్రీవారి ఆలయంలో నిర్వహించే ఆర్జితసేవలైన కళ్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవంను టిటిడి రద్దు చేసింది. విఐపి బ్రేక్ దర్శనాలకు ఎలాంటి సిఫార్సు లేఖలు స్వీకరించబోమని టిటిడి ఓ ప్రకటనలో పేర్కొంది.

పోరాడితేనే హక్కులు

- ఉపాధ్యాయులను మభ్యపెట్టలేరు
- పిడిఎఫ్ టీచర్ అభ్యర్థి పొక్కిరెడ్డి బాబురెడ్డి

ప్రజాశక్తి- తిరుపతి బ్యూరో

'మభ్యపెట్టేవారి మాటలు నమ్మితే హక్కులు రావు.. పోరాడితేనే సమస్యలు పరిష్కారమవుతాయి.. గత చరిత్ర ఇదే నిరూపితమయ్యింది.. ఉపాధ్యాయులకు సంబంధించిన అనేక డిమాండ్లు పరిష్కారమయ్యాయంటే అది పోరాటాల ద్వారానే.. ఒపిఎస్ కోసం యుటిఎఫ్ చేసే పోరాటం ఆగదు.. మండలిలోనూ, బయట కొనసాగుతూనే ఉంటుంది.. ఒపిఎస్ అమలయ్యే వరకూ ఉద్యమం కొనసాగుతుంది.. ఉపాధ్యాయుల బకాయిలను ప్రభుత్వం ఇచ్చేవరకూ ఆందోళన చేస్తూనే ఉంటాం.. ఉపాధ్యాయులను బోధనేతర, యాప్‌ల ఇబ్బందులు పట్టి పీడిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న సంస్కరణల వల్ల ప్రభుత్వ విద్యపై ప్రజలకు నమ్మకం సన్నగిల్లుతోంది.. పోరాడాలి.. పోరాడితే పోయేదేమీ లేదు.. ప్రభుత్వ విద్యను కాపాడుకునేందుకు ఉపాధ్యాయ సంఘాలన్నీ ఏకమవ్వాలి.. అపుడే నాణ్యమైన విద్య అందరికీ అందుతుంది.' అని పీడిఎఫ్ ఉపాధ్యాయ అభ్యర్థి పొక్కిరెడ్డి బాబురెడ్డి చెప్పారు. ఎంఎల్‌సి ఎన్నికలు ఈనెల 13న జరగనున్న నేపథ్యంలో 'ప్రజాశక్తి'కి ఆయన ఉద్యమ నేపథ్యాన్ని వివరించారు. ఆయన మాటల్లోనే..

ఒకటి కాదు.. రెండు కాదు.. నలభై ఏళ్ల ఉద్యమ చరిత్ర నాది.. 1986లో విద్యార్థి నాయకునిగా నా ప్రస్థానం ప్రారంభమయ్యింది. 36 ఏళ్లుగా ఉపాధ్యాయునిగా, ఉద్యమ నేతగా, యుటిఎఫ్‌లో రాష్ట్రస్థాయికి అంచెలంచెలుగా ఎదిగాను. ఉపాధ్యాయుల సమస్యలపై ఎన్నో ఉద్యమాలు చేసి సాధించిన అనుభవం ఉంది. ఇపుడు శాసనమండలిలోనూ ఉపాధ్యాయుల గళం పీడిఎఫ్ తరపున వినిపిస్తాను. తూర్పు రాయలసీమ పీడిఎఫ్ అభ్యర్థిగా బరిలో ఉన్నాను. చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లాల టీచర్లందరికీ తలలో నాలుకలా వారి సమస్యల గొంతుకనవుతా. పోరాటాల ద్వారానే హక్కులు దక్కించుకుంటామని నమ్మినవాడ్ని.

గత మూడుసార్లుగా ఇక్కడనుంచి అందరి సహకారంతో పిడిఎఫ్ అభ్యర్థులు గెలిచి శాసనమండలికి అడుగుపెట్టారు. ఈ సారి పట్టభద్రుల నుంచి మీగడ వెంకటేశ్వరరెడ్డి, టీచర్లకు నేను బరిలో ఉన్నాం. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధాన సంస్కరణల వల్ల ఆరు రకాల పాఠశాలలను తీసుకొచ్చింది. ఈ విధానం వల్ల పాఠశాలలు మూతబడుతున్నాయి. భవిష్యత్‌లో పేద పిల్లలకు విద్య దూరమవుతుంది. ఎవరితో చర్చించకుండా ఇంటర్మీడియట్ బోర్డును మూతవేయాలని ఏకపక్షంగా నిర్ణయం తీసుకోనున్నారు. ఇంటర్మీడియట్‌లో పనిచేసే లెక్చరర్స్, కాంట్రాక్టు లెక్చరర్లను ఏం చేస్తారోననే ఆందోళన అందరిలో ఉంది.

ఇప్పటికే విద్యారంగంలో ఉపాధ్యాయులు, అధ్యాపకుల సమస్య తీవ్రంగా ఉంది. గత పిఆర్‌సిలో ఐఆర్ కంటే తక్కువ ఫిట్‌మెంట్ ఇవ్వడం వల్ల వేలాది రూపాయలను ప్రతి ఒక్కరూ నష్టపోయారు. ఇప్పటికీ అరియర్ రాలేదు. రిటైర్మెంట్ నాటికి ఇస్తామనడం విడ్డూరంగా ఉంది. డిఎ ఇవ్వకుండా ఇచ్చినట్లు చూపారు. తీవ్రంగా నష్టపోయాం. కొత్త డిఎలు పెండింగ్ ఉన్నాయి. 2023, జులై 1కి కొత్త 12వ పిఆర్‌సి వేయాల్సి ఉంది. ప్రభుత్వం ఉపాధ్యాయ సమస్యలపై కమిటీల పేరుతో కాలయాపన చేస్తూనే ఉంది. పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీలలో ఉపాధ్యాయులు, అధ్యాపక పోస్టులు 50వేలపైనే ఖాళీగా ఉన్నాయి. సిపిఎస్ రద్దు చేయాలని కోరితే జిపిఎస్ అనే మోసపూరితమైన విధానాన్ని ప్రభుత్వం తీసుకొచ్చింది. సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ సాధించేవరకూ మా పోరాటం కొనసాగుతుంది.

మూడుసార్లు పట్టభద్రులు, టీచర్ల స్థానంలో గెలిచిన పిడిఎఫ్ అభ్యర్థులు ఎన్నో విజయాలను సాధించారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, నిరుద్యోగ సమస్యలపై శాసనమండలిలో గళమెత్తారు. పిఆర్‌సి, సిపిఎస్ రద్దు కోసం జరిగిన పోరాటంలో పీడిఎఫ్ ఎంఎల్‌సిలు ముందు పీఠిన నిలిచారు. కళాశాలల్లో రెగ్యులర్, కాంట్రాక్టు అధ్యాపకుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారు. పాఠశాలల మూసివేతను అడ్డుకున్నారు. కెజిబివి, మోడల్ స్కూల్స్, మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలపై ఎంతో కృషి చేశారు.

ప్రభుత్వ ఉపాధ్యాయులతో పాటు, ప్రైవేట్ ఉపాధ్యాయులకు ఓటు హక్కు కల్పించడం శుభపరిణామం. అధికార పార్టీ గెలుపే ధ్యేయంగా అక్రమాలకు తెరదీసింది. దొంగోట్లను చేర్పించిందని పత్రికల్లో పతాక శీర్షికన వార్తలు వస్తున్నాయి. బహుమతులు ఇచ్చి, విందులు ఏర్పాటు చేసి, డబ్బు పంపిణీ చేసేవారు గెలిచాక కనిపించరు. ప్రలోభాలకు లొంగితే భవిష్యత్ అంధకారమే. పీడిఎఫ్‌ను గెలిపిస్తే ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, కర్షక, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల భవిష్యత్ బాగుంటుంది. నమ్మండి.. నమ్మి పీడిఎఫ్‌ను గెలిపించండి.

ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికకు..

సర్వం సిద్ధం..!

- 13న ఉదయం 8 గంటలకు ప్రారంభం -16న కౌంటింగ్ ప్రక్రియ

ఎంఎల్‌సి ఎన్నికల ఏర్పాట్లపై నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న హరినారాయణన్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఎంఎల్‌సి ఎన్నికలకు సర్వంసిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం.హరినారాయణన్ తెలిపారు. శనివారం మధ్యాహ్నం జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో ఈనెల 13న జరుగే ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి రిటర్నింగ్ అధికారి, జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్, డిఆర్‌ఓ ఎన్.రాజశేఖర్‌తో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ 13వ తేదీ ఉదయం 8 గంటల నుండీ సాయంత్రం వరకు పోలింగ్, 16వ తేదీ స్థానిక తిరుపతి, చిత్తూరు రోడ్డులోని ఆర్‌విఎస్ కళాశాలలో ఓట్ల లెక్కింపుకు ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, చిత్తూరులో పట్టభద్రుల ఓటర్లు 3,81,181 మంది ఓటర్లలో పురుషులు 2,45,866 మంది, మహిళలు 1,35,284 మంది, ఇతరులు 31 మంది ఉన్నారన్నారు. పోలింగ్ కేంద్రాలు 453 ఏర్పాటు చేయగా ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, చిత్తూరులలో ఉపాధ్యాయుల ఓటర్లు 27,694 కాగా పురుషులు 16,825 మంది, మహిళలు 10,868 మంది ఉన్నారని పోలింగ్ కేంద్రాలు 176 ఏర్పాటు చేసిన్నట్లు తెలిపారు. పోలింగ్ తేదీ ప్రభుత్వసెలవు ప్రకటించిన్నట్లు తెలిపారు. పట్టభద్రుల, ఉపాధ్యాయుల నియోజకవర్గ శాసన మండలి ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు సర్వంసిద్ధం చేయడం జరిగిందని రిటర్నింగ్ అధికారి తెలిపారు. పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలను మంచి ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసామన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్ల తమ ఓటు హక్కును వినియోగించుకొనుటకు అవగాహన నిమిత్తంకు బోర్డును ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఓటర్లు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఈనెల 12న చిత్తూరు, పలమనేరు, కుప్పం, నగరి ఆర్డీఒల పరిధిలో ఎన్నికల సామగ్రిని పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఓటుహక్కు వినియోగించుకునేవారు తప్పనిసరిగా ఏదైన గుర్తింపు కార్డు తప్పనిసరిగా తీసుకురావాలని, (ఓటర్ ఐడికార్డు, ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, పాస్‌పోర్టు, పట్టాదారు పాసుపుస్తకం, ప్రభుత్వ ఉద్యోగులు అయితే ఆ శాఖకు సంబంధించిన ఐడి కార్డును) ఏదైన ఒక్క గుర్తింపు కార్డుతో వచ్చి ఓటు హక్కును వినియోగించుకోవచ్చునని తెలిపారు. ఈనెల 16న ఆర్‌విఎస్ లా కాలేజీలో ఉపాధ్యాయుల ఓట్ల లెక్కింపు, ఆర్‌విఎస్ ఇంజనీరింగ్ కాలేజీలో పట్టభద్రుల ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరుగుతుందని తెలిపారు. పోలింగ్ కేంద్రం లోనికి మీడియాకు అనుమతి లేదని, పోలింగ్ కేంద్రం బయట విజవల్స్ తీసుకోవాలని తెలిపారు.

పట్టభద్ర ఓటర్లూ...

ఏ పక్కనుంటారో ఆలోచించండి..!

పట్టభద్ర అభ్యర్థి మీగడ వెంకటేశ్వర్‌రెడ్డి

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

'జాబ్‌చార్ట్ ప్రకటించకుండా నిరుద్యోగ సైన్యాన్ని పెంచి పోషిస్తున్నవారి వైపు ఉంటారో... ఉద్యమాలతో ప్రభుత్వ మెడలు వంచి పట్టభద్రుల పక్షాన నిలుస్తున్న పీడీఎఫ్ వైపు ఉంటారో..' ఒక్కసారి ఆలోచించండి.. మేధావులు వెళ్లే శాసనమండలిలోకి నేరగాళ్లను పంపించొద్దు.. ప్రలోభాలు పది రోజులే.. భవిష్యత్ బాగుండాలంటే కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను, కార్మికులను పర్మినెంట్ చేయాలి. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2 లక్షల70వేల ఖాళీలను, 50వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి. ఇవన్నీ జరగాలంటే టీచర్ల తరపున పోటీ చేస్తున్న పొక్కిరెడ్డి బాబురెడ్డిని, పట్టభద్రుల నుంచి పోటీ చేస్తున్న నన్ను గెలిపించాలి' అని మీగడ వెంకటేశ్వర్‌రెడ్డి (పట్టభద్రుల అభ్యర్థి) అని కోరారు. ఆయన మాటల్లోనే..

పట్టభద్రుల స్థానానికి ఇతర పార్టీల నుంచి పోటీ చేస్తున్న పట్టభద్రులు, ఉద్యోగులు, కార్మికులు, పెన్షనర్లు, నిరుద్యోగుల పట్ల ఏమాత్రం అవగాహన లేనివారే. నేను ఓ టీచర్‌గా 1984లో ప్రవేశించాను. యుటిఎఫ్ తరపున ఉపాధ్యాయ ఉద్యమాలే కాకుండా, ఎల్‌ఐసి, బ్యాంకింగ్, రైతు, ప్రజాసంఘాల ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొనేవాడ్ని. ఒక సంఘానికి నాయకునిగా ఉన్నప్పటికీ, సంఘాలకు అతీతంగా ఉపాధ్యాయులు వచ్చినా వారికి అండగా నిలిచాను. యుటిఎఫ్ వ్యవస్థాపకులు దాచూరి రామిరెడ్డి అనుంగు శిష్యుడ్ని. ప్రభుత్వ జీవోలపై స్పష్టంగా అవగాహన ఉంది. ఏ జీవో ఏ కార్మికునికి, ఏ ఉద్యోగానికి నష్టం చేకూరుస్తుందో ప్రభుత్వ డొల్లతనాన్ని బయట పెట్టినవాన్ని.

ప్రజా ఉద్యమాలే ఊపిరిగా పనిచేశాను. ప్రకాశం జిల్లా కనిగిరి మండలం దిండుపాళ్యం స్వగ్రామం నాది. వ్యవసాయ కుటుంబం. మా నాన్న మీగడ నరసింహారెడ్డి, మా అమ్మ వెంకటమ్మ. నాన్నకు వ్యవసాయ పనుల్లో సహకరిస్తూ బిఎస్‌సి, బిఇడి చేశాను. నాకు ముగ్గురు పిల్లలు. ఇద్దరు అమ్మాయిలు. ఒక అబ్బాయి. ఉన్నత చదువులు చదువుకుని సెటిలయ్యారు. నా సతీమణి కెవి రత్నకుమారి స్కూల్ అసిస్టెంట్. ఉద్యమరీత్యా ఉపాధ్యాయులకు అందుబాటులో ఉండాలని కనిగిరిలో స్థిరపడ్డాను. 2018లో రిటైర్ అయ్యాను. ఇప్పటికీ టీచర్స్ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషిస్తున్నా.

ప్రజా ఉద్యమాల్లో పాల్గొంటున్నాను. రైతు ఉద్యమం కావచ్చు. ఎల్‌ఐసి కావచ్చు. బ్యాంకు పరిరక్షణ కావచ్చు. నిరుద్యోగ సమస్య కావచ్చు. పోరాడుతూనే ఉన్నా. గత చంద్రబాబు ప్రభుత్వం గానీ, ఇప్పటి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం గానీ ప్రభుత్వ ఉద్యోగులకు గానీ, పెన్షనర్లకు గానీ, నిరుద్యోగులకు గానీ ఏమీ చేయలేదు. ప్రభుత్వ పోస్టులను భర్తీ చేయలేదు. రాష్ట్రంలో 50వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వివిధ ప్రభుత్వ శాఖల్లో 2 లక్షల 73వేల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. తాను అధికారంలోకి వస్తే కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్‌ను రెగ్యులర్‌చేయడమే గాకుండా, పై పోస్టులన్నీ భర్తీ చేస్తామని పాదయాత్రల్లో జగన్‌చెప్పారు. మాట తప్పారు. టీచర్లకు మూడు డిఎలు పెండింగ్ ఉంది. ఈ విషయాన్ని ఎన్నికల ప్రచారం సందర్భంగా ఈ డొల్లతనాన్ని ఓటర్లకు వివరించాను. ఔను నిజమేనన్నారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళుతున్న సచివాలయ ఉద్యోగుల విషయంలో జగన్ చాలా మోసపూరితంగా వ్యవహరించారు. రెండు సంవత్సరాల సర్వీసు ఉంటే రెగ్యులర్ చేస్తామని చెప్పి, సగం మందినే రెగ్యులర్ చేశారు. మిగిలిన సగం మందిని మరోసారి పరీక్ష రాసి సెలక్ట్ చేస్తామని చెబుతున్నారు. వాస్తవానికి సచివాలయంలో తీసుకున్న సిబ్బంది అందరూ ఇంజినీర్లు, డబుల్ పీజీ చేసిన మేధావులు. మొదట్లో తీసుకునేటపుడే పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించి వచ్చారు. అత్యధిక విద్యావంతులు. వాళ్లు చేసే పనికి సోషల్ ఇంక్రిమెంట్ కూడా ఇవ్వాలి. 50వేల మందిని ఇప్పటికీ రెగ్యులర్ చేయలేదు. దీనిపైనా సచివాలయ ఉద్యోగులతో మాట్లాడాను. నిజమేనని చెప్పారు. కెజిబివి, ఇంటర్ కళాశాలల్లో పనిచేసేవారికి నెలకు 12వేల రూపాయల వేతనం ఇస్తున్నారు. అంటే రోజుకు 400 రూపాయలు దినసరి కూలీనా?. సిఆర్‌పిలు మండల స్థాయిలో 12-16 మంది పనిచేస్తున్నారు. డేటాఎంట్రీ, ఎంఐఎస్ కోఆర్డినేటర్ తదితర పనులు చేస్తున్నారు. వారికి పైసా జీతం పెంచలేదు. 15 ఏళ్లుగా పనిచేస్తున్నా పర్మినెంట్‌చేయలేదు. వారందరినీ పర్మినెంట్ చేస్తామన్నారు. అధికారంలోకి వచ్చి మూడేళ్లయినా ఏం చేశారు. ఆర్టీసీ ఉద్యోగుల పరిస్థితి మరీ దారుణంగా ఉంది. ప్రభుత్వంలో విలీనం అయిన తరువాత వారికి ప్రత్యేకంగా ఒరిగిందేమీ లేదు. ఒంగోలు, తిరుపతి, నెల్లూరు జిల్లాల డిపోల్లో ఎన్నికల ప్రచారానికి వెళ్లిన సందర్భంగా వారి గోడు వినిపించారు. 2017 నుంచి పిఆర్‌సి అందాల్సి ఉంది. ఆరేళ్లయినా అందలేదు. విద్యుత్ కార్మికులు 30వేల మంది కాంట్రాక్టు కార్మికులుగా, 60వేల మంది ఔట్‌సోర్సింగ్‌లో పనిచేస్తున్నారు. ఒక్కరినీ పర్మినెంట్ చేయలేదు. నన్ను గెలిపిస్తే సచివాలయ, ఉపాధ్యాయ, అధ్యాపక, ఆర్టీసీ, విద్యుత్ కార్మికుల, నిరుద్యోగుల సమస్యలపై రాజీ లేకుండా శాసనమండలిలోనూ, బయట పోరాడతానని వివరించారు.

13న పోలింగ్ కేంద్రాల పరిధిలో సెలవు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ప్రకాశం - నెల్లూరు - చిత్తూరు పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గ ఎంఎల్‌సి ఎన్నికలను పురస్కరించుకుని చిత్తూరు జిల్లాలో పోలింగ్ రోజు 13న సోమవారం పోలింగ్ జరగనున్న 138 పోలింగ్ స్టేషన్ల పరిధిలోని కార్యాలయాలు, విద్యా సంస్థలకు స్థానిక సెలవును కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎం.హరినారాయణన్ ప్రకటించారు. శనివారం సాయంత్రం నాలుగు గంటల నుంచి సోమవారం సాయంత్రం నాలుగు గంటల వరకూ మద్యం దుకాణాలు మూసివేయాలని ఆదేశాలు జారీ చేశారు.

ఎన్నికల రోజు సెలవే..

ఈనెల 13వ తేదీ ఎంఎల్‌సి ఎన్నికల రోజు ప్రతి ఉపాధ్యాయుడు, ఉద్యోగి స్పెషల్ క్యాజువల్ సెలవును ఉపయోగించుకొని ఓటింగ్‌లో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి స్పష్టంగా ప్రకటించిన్నట్లు యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఒక పాఠశాల్లో ఎంతమంది టీచర్లున్నా ఎంఎల్‌సి ఓటుహక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఎస్‌సిఎల్‌ను ఉపయోగించుకోవచ్చని, సింగిల్ టీచర్ అయినా, పాఠశాలలో అందరికీ ఓట్లు ఉన్నా అందరు సెలవు వినియోగించుకోవచ్చని తెలిపారని పేర్కొన్నారు. ఈమేరకు శనివారం యుటిఎఫ్ నాయకత్వం జిల్లా కలెక్టర్‌ను కలసి ఉపాధ్యాయులు ఓటు హక్కు వినియోగించుకొనే సెలవు మంజురు చేయాలని కోరారు. కలెక్టర్‌ను కలసిన వారిలో యుటిఎఫ్ నాయకులు దక్షిణామూర్తి, రాజశేఖర్ ఉన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో పక్కాగా ఏర్పాట్లు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: తూర్పు రాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గం శాసనమండలి ఎన్నికలు జరిగే పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తిస్థాయిలో పక్కాగా చేపట్టాలని నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ నగరపాలక అధికారులను ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం కమిషనర్ నగర పరిధిలోని పిసిఆర్ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల, బిఎస్ కణ్ణన్ ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులకు మార్గనిర్దేశం చేశారు. పోలింగ్ కేంద్రాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, గదులు, మరుగుదొడ్లు శుభ్రం చేయించాలని ఆరోగ్యాధికారిని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వద్ద బారికేడ్లు, సామియానాల ఏర్పాటు, లైటింగ్ ఏర్పాట్లు చక్కగా చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రతిపోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లకు సులభంగా అర్థమయ్యేలా మార్కింగ్ చేయాలని, హెల్ప్‌డెస్క్, మొబైల్ పాయింట్లను ఏర్పాటు చేయాలని మేనేజర్, సీఎంఎంలను ఆదేశించారు. రెవెన్యూ అధికారులను సమన్వయం చేసుకొని ఎక్కడా లోపాలు లేకుండా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఎంహెచ్‌ఓ డాక్టర్ లోకేష్, ఎంఈ ధనలక్ష్మి, ఏసీపీ రామకష్ణుడు, డీఈ వెంకటప్రసాద్, రమణ, మేనేజర్ ఉమామహేశ్వర్‌రెడ్డి, సీఎంఎం గోపి, శానిటరీ ఇన్స్పెక్టర్లు చిన్నయ్య, లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న నగర కమిషనర్ అరుణ

బోగస్ ఓట్లపై ఎన్నికల కమిషన్ దృష్టి సారించాలి

బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్

రాష్ట్రంలో మార్చి 13న జరగనున్న ఎంఎల్‌సి ఎన్నికల్లో పట్టభద్రులకు సంబంధించి పదో తరగతి, ఇంటర్మీడియట్ అభ్యర్థులనూ ఓటర్లుగా నమోదు చేశారని, బోగస్ ఓట్ల ఏరివేతపై ఎలక్షన్ కమిషన్ దృష్టి సారించాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోమువీర్రాజు డిమాండ్ చేశారు. శనివారం చిత్తూరు నగరంలోని కొంగారెడ్డిపల్లిలోని ఓ ప్రైవేట్ హోటల్లో ఎంఎల్‌సి ఎన్నికలపై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంఎల్‌సి ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా అధికార పార్టీ బోగస్ ఓట్లను సృష్టించిందన్నారు. ఉపాధ్యాయులకు నగదు తాయిలాలు ఎరజూపి ప్రలోభాలకు గురిచేస్తోందన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ స్పందించి బోగస్ ఓట్ల ఏరివేతపై దృష్టి సారించాలని కోరారు. గ్రాడ్యుయేట్లు తప్పనిసరిగా ధృవీకరణ పత్రాలను సరిచూసుకోవాల్సిన అవసం ఉందన్నారు. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని కోరారు. జిల్లా ఇన్‌ఛార్జి కోలా ఆనంద్, జిల్లాఅధ్యక్షులు మైందల రామచంద్రుడు, ప్రధాన కార్యదర్శి చిట్టిబాబు పాల్గొన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న సోము వీర్రాజు

ఇంటర్, టెన్త్ పరీక్షలు

పకడ్బందీగా నిర్వహించండి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

పరీక్షల ఏర్పాట్లపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

ఈనెల15వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ పరీక్షలు, ఏప్రిల్ 3వ తేదీ నుంచి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షల కోసం అన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్.జవహర్‌రెడ్డి తెలిపారు. శనివారం అమరావతి నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఈనెల 15 నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయని పరీక్షల ప్రారంభానికి ఒక గంట ముందే విద్యార్థులను కేంద్రంలోకి అనుమతించాలని అన్నారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు నిరంతర విద్యుత్తుతో పాటు బల్లలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అన్నారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాలకు చేరుకునేందుకు ఆర్టీసీ వారు బస్సుసౌకర్యం కల్పించాలని తెలిపారు. ఆర్టీసీ వారు వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థులను పరీక్షా కేంద్రాలకు చేరుకోవడానికి, తిరిగి వారి ఇండ్లకు చేరుకోవడానికి బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు అవసరమైన మంచినీరు, ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలన్నారు. వైద్యసిబ్బందితోపాటు అవసరమైతే విద్యార్థులసంఖ్య ఎక్కువ ఉన్నచోట అంబులెన్స్ సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా కేంద్రంలోనికి సెల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదనన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బందాలు ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా పరీక్ష పూర్తి అయిన తర్వాత ఆ ప్రశ్నాపత్రాలు జవాబు పత్రాలను నిర్దేశించిన ప్రాంతాలకు చేరవేసేందుకు పోస్టల్ అధికారులు సిద్ధంగా ఉండాలని అన్నారు. ఏవైనా ఫిర్యాదులు ఉంటే కంట్రోల్ రూమ్ 18004 257635కు ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. ఈవీడియో కాన్ఫరెన్స్‌కు చిత్తూరు జిల్లా నుంచి పాల్గొన్న జిల్లా కలెక్టర్ యం.హరి నారాయణన్ వివరిస్తూ... చిత్తూరు జిల్లాలో ఇంటర్ విద్యార్థులు మొత్తం 31,576 మంది పరీక్షకు హాజరుకానున్నారని, 50 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్ష కేంద్రంలో ప్రభుత్వం నిర్దేశించిన విధంగా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఇంటర్మీడియట్ పరీక్షలు ఈ నెల 15 నుంచి ఏప్రిల్ 4 వరకు, పదవ తరగతి పరీక్షలు ఏప్రిల్ 3 నుంచి 18వ తేదీ వరకు నిర్వహించబడతాయని, 21,996 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయనున్నారని, ఈ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తామని జిల్లా కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వివరించారు.

మిస్టర్ కళ్యాణ్ చిత్రాన్ని ఆదరించండి

హీరో మన్యం కృష్ణ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:

ఈనెల 10వ తేదీన రిలీజ్ అయిన మిస్టర్ కళ్యాణ్ చిత్రాన్ని ఆదరించాలని ఆ సినిమా హీరో మన్యం కష్ణ అభ్యర్థించారు. శనివారం నగరంలోని స్థానిక ఏంఎస్‌ఆర్ సినిమా థియేటర్‌కు మిస్టర్ కళ్యాణ్ సినిమా హీరో మన్యం కష్ణ విచ్చేశారు. ఈ సందర్భంగా అనేకమంది అభిమానులు హీరోను చూడడానికి విచ్చేశారు. హీరోతో ఫోటోలకు ఎగబడ్డారు. హీరో స్థానిక థియేటర్‌లో సినిమాను వీక్షించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ తాను చిత్తూరు జిల్లా, బంగారుపాళ్యం మండలం, మాధవనగర్‌కు చెందిన వాడినని తండ్రి పేరు చలపతి నాయుడు, తల్లి భారతి అని తెలిపారు. ప్రాథమిక విద్య సొంతస్వగ్రామంలో గడిచిందని ఉన్నత విద్య చిత్తూరు జిల్లాలో చదవడం జరిగిందన్నారు. విద్యాభ్యాసం కాలంలోనే స్థానిక థియేటర్లో అనేక సినిమాలు వీక్షించడం జరిగిందన్నారు. ప్రస్తుతం సొంత జిల్లాలో తాను హీరోగా నటించిన సినిమాను చూడడం ఆనందంగా ఉందన్నారు. గతంలో తాను మద్రాస్ మహానగరంలో రెండు సంవత్సరాల పాటు సినీరంగానికి సంబంధించి తర్ఫీదు తీసుకోవడంతో పాటు మార్షల్ ఆర్ట్స్, డాన్స్‌లో ప్రావీణ్యం సాధించినట్లు తెలిపారు. అనంతరం తాను జెట్టి సినిమాలో తొలిహీరోగా నటించడం జరిగిందన్నారు. ప్రస్తుతం మిస్టర్ కళ్యాణ్ సినిమాలో హీరోగా తనకిది రెండువ సినిమా అని రెండున్నర కోట్ల రూపాయలతో సినిమా తీయడం జరిగిందని హీరోయిన్‌గా అర్చన, డైరెక్టర్ పండు, నిర్మాత సుబ్బారెడ్డిలు కుటుంబ సమేతంగా చూడగలిగిన చిత్రాన్ని నిర్మించడం జరిగిందన్నారు.

ఎంఎస్‌ఆర్ థియేటర్ వద్ద హీరో కృష్ణ సందడి

వనితకు వందనం..

ఆ ఒక్క రోజే ఆర్భాటం

ప్రజాదృష్టి

ప్రజాశక్తి-తిరుపతి సిటి: **అంతర్జాతీయ మహిళా దినోత్సవం. ప్రపంచ వ్యాప్తంగా మార్చి 8న జరుపుకుంటారు. ఘనత వహించిన ప్రజాస్వామ్య దేశమైన భారతదేశానికి, ప్రత్యేకించి రాష్ట్ర పాలకులకు ఆ రోజే మహిళా సాధికారిత గుర్తుస్తోంది. ప్రభుత్వ, ప్రయివేట్ కార్యాలయాల్లో, వాడ వాడల, గ్రామ గ్రామంలో మహిళ అభివృద్ధి చోధకులు, ఏ ప్రాంతమైన వృద్ధి చెందాలంటే వనితలే కీలకమనే ఉపన్యాసాలు దంచేస్తారు. 'వనిత నీకు వందనం' అంటూ సాష్టాంగ ప్రమాణం చేసినంత పని చేస్తారు. ఆ రోజు గడిచిన తరువాత షరామామూలే.. ఈసడింపులు, వేధింపులు, దాడులు. ధరణి అంత ధాతృత్వం గల మహిళకు తప్పని తిప్పలు.**

నాలుగు రోజుల క్రితమే అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరిగింది. ఎన్నికల హడావిడిలో ఉన్న బూర్జువా రాజకీయ పార్టీలు మహిళలను నెత్తికెత్తుకునేందుకు సిద్ధమయ్యాయి. కేవలం ఒక్క తిరుపతిలో వందల సంఖ్యలో మహిళలకు అబినందనలు తెలుపుతూ కార్యక్రమాలు నిర్వహించారు. ఇక తిరుపతి జిల్లా మొత్తం వేల సంఖ్యలో కార్యక్రమాలు చేపట్టారు. మహిళల అభివృద్ధి తమ హయాంలోనే జరిగిందంటూ ఒకరిపై ఒకరు ఉపన్యాసాలు గుప్పించారు. నిజమైన మహిళా సాధికారిత తమ వల్లే సాధ్యమంటూ జబ్బలు చరుచుకున్నారు. కానీ ఇదే పాలకులు మహిళలకు 50శాతం రిజర్వేషన్ బిల్లును దశాబ్దాల తరబడి పార్లమెంట్‌లోనే పెండింగ్‌లో పెట్టిన విషయం మరిచిపోయారు. అధికారులు సైతం ఆరోజు అతివలను ఆకాశానికి ఎత్తేలా ప్రసంగాలు చేశారు. కానీ మహిళలకు ఉన్న అరకొర చట్టాలను సైతం వారికి అమలు చేయడం లేదని విషయాన్ని గుర్తెరగలేదు. పురుషహంకార సమాజంలో ప్రతి రోజూ మహిళలు, హత్యలు, అత్యాచారాలు తప్పడం లేదు, లైంగికవేధింపులు, అత్తింటి వేధింపులు, మానసిక, శారీరక ఇబ్బందులు ఆడవారు అనుభవిస్తునే ఉన్నారు. భార్య అంటే భరించాలి, ఆడపడుచు అంటే అణిగిమనిగి ఉండాలి. తల్లి అంటే పస్తులను అలవాటు చేసుకోవాలి. స్నేహితురాళ్లు ఆనందాన్ని పంచేందుకు ఉపయోగపడాలి అనేలా ఉన్న సమాజదోరణి ఉంది. ఓ వైద్య విద్యార్థి తమకు లొంగలేదని లైంగిక వేదింపులకు గురిచేసి, ఆఖరికి ఆమె ఆత్మహత్యకు కారుకులైన ప్రొఫెసర్ల భాగోతం అందరికి తెలిసిందే. తాత్కాలిక సస్పెన్షన్లు, తరువాత కొనసాగింపులూ మామూలే. కులదురంహకార హత్యలు పడమటి మండలాల్లో జరుగుతూనే ఉన్నాయి. కులం దాటి వెళ్లిందని కన్న కూతుర్నే కడతేర్చిన ఘటనలూ ఈ జిల్లాకు కొత్త కాదు. చిన్నా పెద్ద తేడా లేకుండా అత్యాచారాలు కలవరపెట్టే అంశాలు. అయితే ఇటువంటి హృదయవిదారక ఘటనలు జరిగినపుడు భరోసా ఇచ్చి అండగా నిలిచే ప్రజాప్రతినిధులే కరువయ్యారన్నది వాస్తవం. 'స్థానిక'ంగా మహిళలు 50శాతం రిజర్వేషన్‌తో గెలుపొందినా మెజార్టీ స్థానాల్లో పురుషులే రాజ్యమేలుతున్నారన్నది అక్షరసత్యం. ఏదిఏమైనా మద్యపాన్ని నిషేధించి, మహిళల పట్ల నేరాలను అదుపులోకి తెచ్చినపుడే మహిళా సాధికారిత దిశగా ముందడుగు.

పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి

ప్రజాశక్తి-నగరి: ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థులు మీగడ వెంకటేశ్వర్ రెడ్డి, బాబు రెడ్డి లకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మున్సిపాలిటీ పరిధి సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో ఏర్పడిన అవగాహన సందర్భంగా రెండో ఓటును టిడిపి అభ్యర్థికి వేయాలని తెలిపారు. ఉద్యోగుల, కార్మికుల, కష్టజీవుల సమస్యలపై పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులు నిరంతరం పోరాడుతున్నారని గుర్తు చేశారు. గతంలో మూడుసార్లు పిడిఎఫ్ అభ్యర్థులను పట్టభద్రులు, ఉద్యోగులు, కార్మిక సంఘాలు, మేధావులు గెలిపించారని అన్నారు. శాసనమండలిలో ఉద్యోగుల, నిరుద్యోగుల సమస్యలపై, ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై తమ గళాన్ని వినిపించారని తెలిపారు. ఈ నెల 13వ తేదీ జరుగనున్న ఎన్నికల్లో పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కార్మిక వర్గానికి, ఉద్యోగులకి, మేధావులకు, వామపక్ష పార్టీలకు సంబంధించిన అన్ని కార్మిక సంఘాలకు, ప్రజా సంఘాలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వేలన్, భాషా, బుజ్జి, బాబు లు పాల్గొన్నారు.

వ్యాధి నిరోధక టీకాల తనిఖీ

ప్రజాశక్తి-యాదమరి: యాదమరి, తవణంపల్లి మండలాల పరిధిలోని యాదమరి, మాదిరెడ్డిపల్లి, తవణంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను శనివారం అవుట్ రీచ్ యునైజేషన్ సెషన్స్‌ను జిల్లా ఆరోగ్య విద్యాధికారి గుణశేఖర్ తనిఖీ చేశా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వ్యాధి నిరోధక టీకాలు ఎందుకు వేస్తున్నాం, దాని ప్రాధాన్యతను వివరించారు. మాతా శిశు మరణాలను పూర్తిగా రూపుమాపేందుకే గ్రామీణ ప్రాంతాల్లో వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఆయన అన్నారు. గర్భవతులు, చిన్నారులకు 100 శాతం వ్యాధి నిరోధక టీకా లు వేయాలని ఇందులో ఎలాంటి మార్పు ఉండదని ఆయన సిబ్బందికి సూచించారు. కుచంపల్లి, పుల్లయ్య గారి పల్లి ఆది ఆంధ్ర వాడల్లోని గ్రామ పజలకు వ్యక్తిగత పరిశుభ్రత, అంటువ్యాధులపై అవగాహన కల్పించారు. వ్యక్తిగత పరిశుభ్రతతో మానసిక రుగ్మతలు రాకుండా ఉంటాయన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో దోమలు ప్రబలకుండా ఉంటాయన్నారు. దోమల వ్యాప్తిని అరికడితే ప్రాణాంతకమైన మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా లాంటి ప్రాణాంతకమైన వ్యాధుల బారిన పడకుండా నివారించవచ్చు ని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సిహెచ్ లక్ష్మీనారాయణ, మెయిల్ హెల్త్ అసిస్టెంట్ సురేందర్ నాథ్ రెడ్డి, ఎంఎల్‌పిహెచ్‌ఒ లు దుర్గా, ప్రసన్న, లోకేశ్వరి, దివ్య, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

వేలంతో రూ.75 వేలు ఆదాయం

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: ద్విచక్ర వాహన వేలంలో రూ.75,520 లు ఆదాయం వచ్చినట్టు ఎక్సైజ్‌శాఖ డైరెక్టర్ ఆయేషా బేగం తెలిపారు. శనివారం బంగారుపాళ్యం పోలీస్‌స్టేషన్ పరిధిలో అక్రమ మద్యం తరలిస్తున్న 8 ద్విచక్ర వాహనాలను సీఐ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో వేలం జరిగింది. ఈ సందర్భంగా ఎక్సైజ్‌శాఖ డైరెక్టర్ ఆయేషా బేగం మాట్లాడుతూ కర్ణాటక మద్యాన్ని అక్రమంగా తరలిస్తూ పట్టుబడిన 8 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని వాటిపై కేసు నమోదు చేశారు. అనంతరం కేసులు పరిష్కారం కాగా వాహనాలను కోర్టు అనుమతితో ఆ వాహనాలకు వేలం నిర్వహించి, ఆ వేలంలో వచ్చిన రూ.75,520లు నగదును ప్రభుత్వ ఖాతాలోకి జమ చేసినట్టు ఆమె తెలిపారు. ఎస్సై మల్లికార్జున్ రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

బాట గంగమ్మ సేవలో ప్రముఖులు

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండల కేంద్రంలోని బాట గంగమ్మను మాజీ ఎంపిపి కృష్ణవేణి జయకుమార్, కిషోర్ గౌడ్, బైరెడ్డి కుటుంబీకులు శనివారం దర్శించుకున్నారు. అనంతరం గుడి ధర్మకర్తలు మాట్లాడుతూ 48 రోజులు మండల పూజ పూర్తైన శుభ సందర్భంలో గంగమ్మకు ఆనవాయితీగా వస్తున్న జంతుబలి మొక్కులు తీర్చుకుంటూ ప్రతి ఒక్కరూ జరుపుకోవాలని వారు కోరారు. గంగమ్మ జాతర సందర్భంగా ఆదివారం గుడి వద్ద విందు భోజనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొని అమ్మవారి కపకు పాత్రులు కావాలని విజ్ఞప్తి చేశారు. ఇండియన్ గ్యాస్ డీలర్ కష్ణవేణి జయకుమార్, రాధా, కిషోర్ గౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై జాగ్రత్తలు అవసరం

ప్రజాశక్తి- నగరి : ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు అవసరమని వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రామచంద్రన్ అన్నారు. శనివారం స్థానిక పెన్షనర్స్ భవనంలో నిర్వహించిన అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ప్రజల ఆరోగ్య పరిస్థితి కోవిడ్‌కు ముందు, కోవిడ్‌కు అనంతరం అన్న విధంగా మారిందన్నారు. సరైన వ్యాయామాలతో పాటు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. అంతేకాకుండా మానసిక పరిస్థితిని సరిగా ఉంచుకోవడానికి అవసమైన ధ్యానం, యోగాలను పాటించాలన్నారు. సంపాదించే ఆస్తి కన్నా ఆరోగ్యం ముఖ్యమన్న భావన అందరిలో కలగాలన్నారు. అసోసియేషన్ ఉపాధ్యక్షులు సుబ్రమణ్యం, కార్యదర్శి మనోహర్, ఓ.బాలసుబ్రమణ్యం పాల్గొన్నారు.

హామీల అమలుకై సమరశీల పోరాటానికి సిద్ధం

● 20న చలో విజయవాడకు అంగన్వాడీలు

ఫైల్ ఫోటో

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: చాకిరీ భారెడు.. జీతం బెత్తెడు... అన్న చందం గా తయారైంది అంగన్వాడీల పరిస్థితి.. అనవసర యాప్‌లతో పనిభారం పెరిగింది.. నెలనెలా జీతాలు వచ్చే పరిస్థితి లేదు.. ఫేస్‌యాప్‌లో అంగన్వాడీలు కూడా హాజరు నమోదు చేసు కోవాలనే ఆదేశాలతో అంగన్వాడీలు సతమతమౌ తున్నారు. ఓ వైపు పనిభారం, మరో వైపు రాజకీయ నేతల వేధింపులు, ఫుడ్ కమిషనర్ తనిఖీల పేరుతో హంగామాలతో ఇటీవల రాజమండ్రిలో ఓవర్కర్ అంగన్వాడీ సెంటర్లలోనే గుండెపోటు తో మరణించింది. ఇప్పటినైనా ప్రభుత్వం అంగన్వాడీలపై పనిభారం తగ్గించాలని, నెలనెలా జీతాలతో పాటు ఇంటి అద్దెలు, టిఎ, డిఎలు చెల్లిచడంతో పాటు దీర్ఘకాలికంగా పోరాడుతున్నా అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20వ తేదీ చలో విజయవాడకు అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ పిలుపునిచ్చింది. ఈమేరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న అంగన్వాడీలు మరో సమరశీల పోరాటానికి సిద్ధమౌతున్నారు.

అమలుకు నోచుకొని హామీలు

రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణా కంటే అదనంగా రూ.1000లు వేతనం పెంచుతామని ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్‌మోహ్మన్‌రెడ్డి గతంలో హామీ ఇచ్చారు. 2021 నుండీ వర్కర్‌కు రూ.13,650లు, హెల్పర్, మినీలకు రూ.7,600లు ఇస్తామన్న హామీ నెరవేరలేదు. సుప్రీం కోర్టు తీర్పు మేరకు గ్రాట్యూటీ అమలు చేయాలని ప్రభుత్వాన్ని రాష్ట్ర యూనియన్ నేతలు కోరినా పట్టించుకోకపోగా దాని గురించి అతీగతి లేదు. ఇదిలా ఉంటే టిఏ గత ఐదు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నాయి. వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ అమలు చేస్తున్న సెంటర్లకు బిల్లులు చెల్లించకపోవడంతో ఆ సెంటర్లలోని అంగన్వాడీలు అప్పులు చేసి పిల్లలు, బాలింతలకు అన్నం పెట్టాల్సి వస్తోంది. గతంలో వైఎస్ఆర్ ప్రభుత్వం ఇచ్చిన ఒక్కహామీ కూడా నెరవేరకపోవడంతో ఈనెల 20వ తేది చలో విజయవాడకు అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిద్ధమవుతోంది. తాడోపేడో తేచ్చుకొనేలా జిల్లాలోని 21 ప్రాజెక్టుల నుంచి పెద్దసంఖ్యలో అంగన్వాడీలు ఛలో విజయవాడకు పయనమౌతున్నారు.

వేధింపులు.. ఒత్తిళ్లు

గౌరవేతనం పేరుతో చాలీచాలని జీతాలతో పనిచేస్తున్న అంగన్వాడీలపై వైసిపి సర్కారు వేధింపులకు పూనుకుంటోంది. అనవసర యాప్‌ల పేరుతో పనిభారం పెంచుతోంది. రాజకీయ నేతలు, అధికారులు పర్యవేక్షణ పేరుతో తనిఖీల సాకుతో అంగన్వాడీలను వేధిస్తున్నారు. ఇక ఫుడ్ కమిషనర్ తనిఖీలు తెలిసిన విషయమే. ఆయనో మోన్నార్‌లా రికార్డులు తనిఖీ, సాంబార్‌లో ఉప్పు ఎక్కువైంది.. కూరలో నూనె తక్కువైంది.. అన్నం ముద్దగా ఉంది.. ఇలా ప్రభుత్వం లబ్దిదార్లకు ఏ మోతాదులో బియ్యం, నూనె ఇస్తోందో తెలియక లేనిపోని వంకలు పెడుతూ అంగన్వాడీల పట్ల అత్యంత దురుసుగా ప్రవర్తిస్తున్న సంఘటనలు చాలానే ఉన్నాయి. ఈవేధింపులు తొట్టుకొలేక కొందరు అంగన్వాడీలు అనారోగ్యం పాలౌతున్నట్లు యూనియన్ నేతలు రాజకీయ నేతలు, ప్రభుత్వ అధికారులు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

డిమాండ్లు ఇవే...

తెలంగాణ రాష్ట్రం కంటే అదనంగా జీతం పెంచాలి, ఫేస్‌యాప్ రద్దు చేయాలి, వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ ఛార్జీలు పెంచాలి, 2017 నుంచి పెండిగ్ డీఎలు చెల్లించాలి, గ్రాట్యూటీ, రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షలు, వేతనంలో సంఘం పెన్షన్‌రూపంలో చెల్లించాలి. సంక్షేమ పథకాలు వర్తింపజేయాలి, వర్కర్ల ప్రమోషన్ వయోపరిమితి 50 సంవత్సరాలకు పెంచాలి, 300 మంది జనాభా ఉన్న మినీసెంటర్లను మెయిన్‌సెంటర్‌గా గుర్తించాలి, నాణ్యమైన ఆహారం సరఫరా చేయాలి, సీనియార్టీ ప్రకారం జీతాలు పెంపు, గ్రేడ్-2 సూపర్వైజర్ పోస్టులకు వయోపరిమితి తొలగించాలి, వేతనంతో కూడి మెడికల్ సెలవు ఇవ్వాలి, సర్వీసులో చనిపోయిన వారి కుటుంబసభ్యుల్లో ఒకరికి ఉద్యోగం, బీమా అమలు చేయాలి.

అబాకస్ పోటీల్లో నోబెల్ స్కూల్ విద్యార్థినికి బహుమతి

ప్రజాశక్తి-శాంతిపురం: మండలంలోని తుమిసి రోడ్డులో ఉన్న నోబెల్ స్కూల్ కు చెందిన 4వ తరగతి విద్యార్థిని పిజి మోక్ష శ్రీ తిరుపతిలోని రాయలసీమ స్కూల్‌లో జరిగిన అబాకస్ జిల్లా స్థాయి పోటీల్లో మొదటి బహుమతి గెలుపొందింది. నోబెల్ స్కూల్‌లో ఒకటవ తరగతి నుండి విద్యార్థులకు అబాకస్‌పై శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్టు కరస్పాండెంట్ సురేష్ కుమార్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పిల్లలకు ఎటువంటి అదనపు ఫీజులు లేకుండా అబాకస్‌పై శిక్షణను ఇస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థినికి అభినందనలు తెలిపారు. స్కూల్ ప్రిన్సిపల్ నాగలక్ష్మి, ఉపాధ్యాయులు షాజియ, మంగాలేస్వరి, సంధ్య తదితరులు విద్యార్థినికి బహుమతి రావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు.

విద్యార్థులు ఉన్నత ఆశయాలతో ముందుకెళ్లాలి

ప్రజాశక్తి-కార్వేటినగరం: విద్యార్థులు ఉన్నత ఆశయాలతో ముందుకెళ్లి లక్ష్యాన్ని చేరుకోవాలని ఎస్.ఐ దస్తగిరి అన్నారు. శనివారం స్థానిక లక్ష్మీనరసింహా కళాశాలలో నిర్వహించిన జూనియర్ కళాశాల మొదటి వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రమశిక్షణ ఎంతో అవసరమన్నారు. క్రమశిక్షణ, పట్టుదల ఉంటే సాధించలేనిదంటూ ఏదీ ఉండదని గుర్తు చేశారు. 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు కష్ట పడి చదవి ఉత్తమ ఫలితాలతో తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం కళాశాల విద్యార్థులు చేపట్టిన పలు సాంస్కతిక కార్యక్రమాలు చూపరులను ఎంతో ఆకట్టుకున్నాయి. అలాగే పలు అంశాలపై నిర్వహించిన పోటీ పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఆయన చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు ధనంజయరెడ్డి, దిలీప్ కుమార్, పురుషోత్తం, వెంకటేష్, ప్రిన్సిపల్ కిషోర్, ఎఎస్ఐ మునిక్రిష్ణయ్య, అధ్యాపకులు తంగవేలు, సుబ్రమణ్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లు పూర్తి



ప్రజాశక్తి-వెదురుకుప్పం: మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికలు సోమవారం జరగనున్న నేపథ్యంలో మండల తహాశీల్దార్ పుల్లారెడ్డి మీడియాతో మాట్లాడారు. మండల హెడ్ క్వార్టర్లు రెండు పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు. ఒకటి ఉపాధ్యా యులు, మరొకటి గ్రాడ్యుయేట్లకు. మొత్తం 1679 మంది ఓటర్లు వారి ఓటు హక్కును వినియోగించుకోను న్నారు. ఇప్పటికే ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లను పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ వారికి ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఎన్నికలు జరిగే సమయంలో 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. ప్రజలు గుంపులు, గుంపులుగా ఉండ రాదని తెలియజేశారు. ఓటర్లు తమ ఓటు హక్కును నిర్భయంగా వేసేందుకు తగు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

పెద్దపంజాణి: ఈనెల 13న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు మండల తహాశీల్దార్ హనుమంతు తెలిపారు. శనివారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన సదుపాయాలను ఆయన పరిశీలించారు. అనం తరం ఆయన మాట్లాడుతూ ఎన్నికలు జరుగు ప్రదేశంలో వెబ్ క్యాస్టి ంగ్, బారికేడ్లు మొదలగునవి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్నికలు జరుగు ప్రాంతం నుంచి 200 మీటర్ల వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. ఓటుకు అర్హులైన వారు నిర్భయంగా వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక పోలీసులు, రెవెన్యూ అధికారి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

చౌడేపల్లె: ఈనెల 13వ తేదీ సోమవారం జరుగనున్న ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా పోలింగ్ కేంద్రంగా ఎంపికైన చౌడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పుంగనూరు రూరల్ సీఐ మధుసూదన్ రెడ్డి, చౌడేపల్లి ఎస్ఐ రవికుమార్‌తో కలిసి శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఓటు వేసేందుకు వచ్చే ఉపాధ్యాయ, పట్టభద్రులైన ఓటర్లకు అన్ని వసతులు కల్పించడం జరిగింద న్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయులు, పట్టభద్రులు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకో వాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

నామమాత్రంగా 104 సేవలు

ప్రజాశక్తి-పెద్దపంజాణి: రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలను మరింత చేరువ చేసేందుకు 104 సేవలను ప్రారంభిస్తే అందుకు విరుద్ధంగా వైద్యాధికారులు విధులు నిర్వహిస్తున్నారు. నెలలో ఒక సచివాలయం పరిధిలో 104 సేవలను వైద్యాధికారి సిబ్బందితో కలిసి అందించాలి. కానీ రాయలపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కోగిలేరు సచివాలయానికి శనివారం 104 వాహనం వైద్య సేవలు అందించేందుకు వచ్చిన మెడికల్ ఆఫీసర్, ఇతర సిబ్బంది ఫోటోలు తీసుకొని ఇంటి ముఖం పట్టినట్లు కోగిలేరు గ్రామస్తులు తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రజలకు వైద్యం అందించేందుకు చర్యలు తీసుకున్నా వాటిని అమలుపరచాల్సిన స్థానిక వైద్యాధికారులు స్థానిక సచివాలయం ఏఎన్ఎం, ఆశ వర్కర్‌లకు విధులను అప్పగించి వైద్యాధికారి ఇంటికి వెళ్తున్నట్లు స్థానిక గ్రామస్తులు ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు గ్రామీణ ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించేందుకు కషి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

15న బహిరంగ వేలం

ప్రజాశక్తి-కార్వేటినగరం: ఈ నెల 15వ తేదీ స్థానిక ఆదాయ వనరులకు బహిరంగ వేలం నిర్వహించను న్నట్లు పంచాయతీ ఈవో పీఎస్ మణి తెలిపారు. పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 15వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు పంచాయతీ కార్యాలయ ఆవరణలో 2023-24 సంవత్సరం వారపు సంత, దినసరి కూరగాయల మార్కెట్, బస్టాండు - జంతు వధశాలలకు వేలం జరుగుతుందని పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన వారు 15వ తేదీ వారపు సంతకు రూ.50 వేలు, దినసరి మార్కెట్‌కు రూ.10 వేలు, బస్టాండుకు రూ.10 వేలు, జంతు వధశాలకు రూ.5వేలు ధరావతులు చెల్లించి వేలంలో పాల్గొనాలని తెలిపారు.

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: మండలంలోని మాజీ ఎంపీ చెంగల్రాయ్ నాయుడు పార్కులో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు మాజీ ఎమ్మెల్యే వెంకటేశ్వర చౌదరి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి అరవింద్ కంటి ఆసుపత్రి వారు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తారని తెలిపారు. కంటి సమస్యలు ఉండి ఎవరికైనా ఆపరేషన్ చేయాల్సి వస్తే వారిని ఉచితంగా తిరుపతి అరవింద్ హాస్పిటల్ తీసుకువెళ్లి చేయనున్నట్టు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

తల్లిదండ్రుల పాత్ర కీలకం

యాదమరి



సోమల

ప్రజాశక్తి-యాదమరి: విద్యార్థులు చదువులో రాణించాలంటే ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల పాత్ర కీలకమని ప్రధానోపాధ్యాయులు గిరి రాజారావు తెలిపారు. శనివారం స్థానిక హైస్కూల్‌లో 10వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షల సందర్భంగా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. తల్లిదండ్రులు పిల్లలకు ఇంటిదగ్గర మానసికంగా ప్రశాంతమైన వాతావరణాన్ని కలుగ జేసి బాగా చదివి పబ్లిక్ పరీక్షలకు సిద్ధంగా ఉండేలా చూడాలని కోరారు. పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ రాజారెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు వారి పిల్లలు ఇంటిదగ్గర చదువుకోడానికి తగినంత సమయం కేటాయించేలా చూడాలని కోరారు. రోజూ ఇంటిదగ్గర కాల నిర్ణయ పట్టికను తయారుచేసుకుని ప్రతి సబ్జెక్టుకి తగినంత సమయం కేటాయించేలా చూడాలన్నారు. పాఠశాల కమిటీ సభ్యులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సోమల: 10వ తరగతి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తుపై శ్రద్ధ వహించి వారి చదువులపై పర్యవేక్షణ చేసి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కషి చేయాలని ఉపాధ్యాయులు తల్లిదండ్రులను కోరారు. శనివారం మండలంలోని సోమల, కందూరు, పెద్ద ఉప్పరపల్లి, నంజంపేట, సూరయ్య గారి పల్లి గ్రామాల్లోని ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించి విద్యార్థుల అభివద్ధికి ఇంటి వద్ద తల్లిదండ్రులు తీసుకోవాల్సిన చర్యలపై ఉపాధ్యాయులు వివరించారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బందం, విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లి: మండలంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా కమ్మనపల్లి ఏపీ మోడల్ స్కూల్‌లో శనివారం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయ బందం మాట్లాడుతూ విద్యార్థుల జీవితంలో 10వ తరగతి అంటే మొదటి మెట్టుగా గుర్తించుకోవాలన్నారు. జరగబోయే 10వ తరగతి పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు, ఉపాధ్యాయ బందానికి మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయ బందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వైసీపీ నాయకుడి తండ్రి మృతి

ప్రజాశక్తి-పెద్దపంజాణి: మండలంలోని తుర్లపల్లి గ్రామానికి చెందిన వైసీపీ నేత గోపీనాథ్ తండ్రి రామచంద్రయ్య, శివాడి గ్రామానికి చెందిన శ్రీనివాసులురెడ్డి మాతృమూర్తి చెంచు లక్ష్మమ్మ (70) శనివారం మృతి చెందారు. స్థానిక నాయకుల సమాచారంతో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి ఆర్.విజయ భాస్కర్ రెడ్డి, ఎంపీపీ రెడ్డెప్ప, స్థానిక నాయకులతో కలిసి తుర్లపల్లి, శివాడి గ్రామాలకు వెళ్లి మతదేహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎంపీపీ రెడ్డప్ప, మాజీ సర్పంచ్ ధనుంజయ రెడ్డి, రవిచంద్రా రెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకట రమణ, ఫీల్డ్ అసిస్టెంట్ శైల అమర్‌నాథ్ పాల్గొన్నారు.

గుండెపోటుతో వ్యక్తి...

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: మండల పరిషత్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న యుగంధర్(45) శనివారం గుండెపోటుతో మృతి చెందారు. వివరాలు.. తూగుండ్రం పంచాయతీ కండ్రిగ దళిత వాడకు చెందిన యుగంధర్ గత 15 సంవత్సరాలుగా కాంట్రాక్టు ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్నాడు. శనివారం అతనికి గుండెపోటు రావడంతో స్థానికులు ఆసుపత్రికి తరలించేలోగా మార్గమధ్యలో మతి చెందాడు. స్థానిక ఎంపీడీఓ శ్రీదేవి, పలువురు అధికారులు అతని మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అతని కుటుంబాన్ని పరామర్శించారు. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని దళిత వాడ ప్రజలు, బంధువులు అధికారులను కోరారు.

వైసీపీ నేత పరామర్శ

ప్రజాశక్తి-శ్రీరంగరాజపురం: పుత్తూరు మున్సిపల్, చెర్లోపల్లి గ్రామానికి చెందిన వైసీపీ నేత మునయ్య తల్లి సరోజమ్మ శనివారం మతి చెందింది. ఈ విషయాన్ని తెలుసుకున్న ఎస్ఆర్ పురం మండలం, పిల్లి గుండ్లపల్లి గ్రామానికి చెందిన మాజీ వాటర్ షెడ్ ఛైర్మన్, వైసీపీ నేత గుణశేఖర్ నాయుడు ఆ గ్రామానికి చేరుకొని సరోజమ్మ మతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పుత్తూరు మున్సిపల్ ఛైర్మన్ హరిబాబు, ఢిల్లీ బాబు, శ్రీనివాసులు నాయుడు, జి.బాబు, మోహన్ రెడ్డిలు నివాళులు అర్పించారు.

కోడిపందెం రాయుళ్ల అరెస్టు

ప్రజాశక్తి-సోమల: సోమల-సదుం సరిహద్దు ప్రాంతమైన వల్లిగట్ల సమీపంలో కోడి పందాలు ఆడుతున్నట్టు సమాచారం రావడంతో సదుం ఎస్సై మారుతి తన సిబ్బందితో వెళ్లి కోడిపందాల స్థావరంపై దాడి చేసి 13 మందిని అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.8,400 ల నగదు, 4 పందెం కోళ్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ దాడులలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా వైద్యాధికారి ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-పెద్దపంజాణి: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జి.ప్రకాశం మండలంలోని పెద్దపంజాణి, రాయలపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పిల్లలకు వ్యాక్సినేషన్, గర్భిణీ స్త్రీల వివరాల నమోదు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని డెలివరీ రికార్డులను మొదలగు వాటిని తనిఖీ చేసి స్థానిక వైద్య సిబ్బందికి తగు సూచనలు చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్య భద్రత పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, అదేవిధంగా గ్రామీణ ప్రాంత ప్రజల్లో వైద్య సిబ్బంది పర్యటించి ఆరోగ్య సూచనలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని స్థానిక వైద్య అధికారులకు సూచించారు. పెద్దపంజాణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి మురళి, వైద్య సిబ్బంది సమంతకమని, సచివాలయ ఏఎన్ఎం తదితరులు పాల్గొన్నారు.

వ్యాధి నిరోధక టీకాలను అందించాలి

ప్రజాశక్తి-సోమల: అప్పుడే పుట్టిన బిడ్డనుండి 5 సంవత్సరాల లోపు చిన్నారులకు ప్రభుత్వం ఉచితంగా అందించే వ్యాధి నిరోధక టీకాలను క్రమం తప్పకుండా వైద్య సిబ్బంది అందజేయాలని జిల్లా మలేరియా అధికారి శ్రీనివాసులు అన్నారు. శనివారం సోమల, కరకమంద ప్రాంతాలలో వైద్య సిబ్బంది అందజేస్తున్న వ్యాధి నిరోధక టీకాల విధానాన్ని పరిశీలించారు. అనంతరం రికార్డులను తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలను చేశారు. రహిమా, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆడిట్‌కు సహకరించండి

ప్రజాశక్తి-కార్వేటినగరం: 2021-22 సంవత్సరంలో నిర్వహించిన ఉపాధి హామీ పనులకు సంబంధించిన రికార్డులను అందించి సోషియల్ ఆడిట్‌కు సహకరించాలని ఎంపీడీఓ మోహన్ మురళీ అన్నారు. శనివారం ఎంపీడీఓ కార్యాలయంలో ఉపాధిహామీ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడిట్ నిర్వహించడానికి స్థానిక సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు కేటాయించిన షెడ్యూల్ ప్రకారం ఫీల్డు అసిస్టెంట్లు అందుబాటులో ఉండి తనిఖీలో ఎక్కడా అవకతవకలకు చోటు లేకుండా చూడాలని పేర్కొన్నారు. అక్రమాలను నెగ్గు తేల్చాల్సిన బాధ్యత డీఆర్పీలదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ జాహ్నవి, ఇంజినీరింగ్ అసిస్టెంట్ మధు, ఎస్ఆర్పి రామారావు, ఫీల్డు అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.